ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మంత్రి విడదల రజని తెలిపారు. మంగళవారం ఆమె 16వ వార్డు పరిధిలోని ఇసుకతోట వద్ద వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్లమెంటు సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ, కలెక్టర్ డా ఏ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంపులో దంత వైద్య సేవలు, అర్థో, కంటి వైద్యం, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ సేవలు అందిస్తారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,574 క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లాలో మొత్తం 122 క్యాంపులు జరుగుతాయని చెప్పారు. ప్రజలందరి ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి పరితపిస్తున్నారని, 1059 ఉన్న ఆరోగ్య శ్రీ ప్రొసీజర్స్‌ను 3050 కి పెంచారని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రామిరెడ్డి, జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ సన్యాసిరావు, డీఎంహెచ్ఓ డా పి.జగదీశ్వరరావు, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ విశ్వమిత్ర, 16వ వార్డ్ కార్పొరేటర్ లక్ష్మి పాల్గొన్నారు.

భీమిలి: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి నియోజకవర్గంలోని పలు వార్డులలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ముత్తంశెట్టి మాట్లాడుతూ ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహాలో ప్రజలు ఆరోగ్యంపై ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలతో కూడిన వైద్య కార్యక్రమం చేసే సాహసం ధైర్యం చేయలేదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ద్వారా ప్రతీ ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేసి వైద్య చికిత్సతో పాటు ఉచితంగా మందులు అందివ్వడం జరిగిందన్నారు. వైద్య పరీక్షలు అనంతరం ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలకు అవసరం ఉందని వైద్యులు ధృవీకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య బృందం, వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ప్రెసిడెంట్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: కొండిబా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని కొండిభ గ్రామంలో జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏవీవీ కుమార్, సీడీపీఓ సంతోషి కుమారి, డాక్టర్ జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యాన్ని అందించడమే వైసీపీ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం లోడగలవానిపాలెం పంచాయతీ సచివా లయం వద్ద జగనన్న సురక్ష అనే కార్యక్రమం నిర్వహించారు. జగనన్న సురక్షలో భాగంగా సచివాలయం పరిధిలో 300 మందికి పైగా చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అడప లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఏఎంసీ చైర్మెన్ సూర్యనారాయణ, మండల ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పాండ్రంకి అప్పారావు, సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ, ఎంపీటీసీ రౌతు శ్యామల, గ్రామీణ సామాజిక వైద్యులు డాక్టర్ సాంబమూర్తి, పీహెచ్‌సీ డాక్టర్ గంగునాయుడు పాల్గొన్నారు.

పాయకరావుపేట: మండలంలోని రాజవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాజవరం, శివారు గజపతినగరం, కేశవరం గ్రామానికి చెందిన సుమారు 300 మందికి పైగా ప్రజలు ఆరోగ్య సురక్షలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించు కున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్‌లు గోసల అమ్మాజీ, మేడిశెట్టి రామ గోవిందు, ఎంపీటీసీ గోసల మరినమ్మ, గోసల రమణ, గోసల దేవుడు, యజ్జల సత్య నారాయణ, ఎంపీడీవో సాంబశివరావు, ఈవో పీఆర్డి వై.సత్యనారాయణ, కాకాడ కృష్ణ, నారపరెడ్డి శ్రీను, వైద్యాధికారులు వి.కావ్య, బి.విద్యాసాగర్, హనుతేజ్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలానికి చెందిన పర్రెడ పంచాయతీ హెడ్ క్వార్టర్‌లో స్థానిక మండల పరిషత్ అధికారి ఎల్.పూర్ణయ్య టీం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ కె.బొంజుబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కె.సురేష్ కుమార్, సర్పంచ్ సి హెచ్ రవిశంకర్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వైసీపీ సీనియర్ నాయకులు పి.సింహాచలం హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. 364 మంది ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని మందులు పొందారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్, విజయ ప్రసాద్, జేవీ ప్రవీణ్, అమృత, బి.సత్యారావు, ఈపీఆర్డీ నర్సింగ్‌రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సింహాచలం, రెవెన్యూ అధికారి ఆర్ఐ, ఎంఈఓ జోషెప్ పుష్ప పాల్గొన్నారు.

యస్.రాయవరం: ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్రంలో ఆరోగ్యంకు ప్రాధాన్యత ఇస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం మండలంలో వమ్మవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమంతో పాటు విద్య, ఆరోగ్యంపై అధిక శాతంలో ఖర్చు చేస్తుందని అన్నారు.

అంతకుముందు అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హేమంత్ ఈ వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పెనుగొల్లు సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వైద్యాధికారులు ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి, ఎంపిపి కోన లోవ లక్ష్మి, ఎంపీడీఓ రామచంద్రమూర్తి, తహశీల్దార్ విజయకుమార్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, సర్పంచ్ పాలపర్తి పాపారావు, ఎంపీటీసీ బాలం సూరిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు దోసపాత్రుని హనుమంతరావు, మండల సచివాలయ కన్వీనర్ డి.సందీప్, వైసీపీ అద్దేపల్లి నూకినాయుడు, గొంతిన సత్తిబాబు, విశ్వనాథ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు పోరాటాల ఫలితంగానే
మహిళా హక్కుల 33% రిజర్వేషన్ ప్రకటన

ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విమల

విశాలాంధ్ర - మల్కాపురం: ఇటీవల ప్రకటించిన మహిళా హక్కుల 33% రిజర్వేషన్ ప్రకటన ఎన్ఎఫ్ఐడబ్ల్యు పోరాటాల ఫలితమేనని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్య దర్శి అత్తిలి విమల అన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు పశ్చిమ నియో జకవర్గం జనరల్ బాడీ సమావేశం గుడాల జయ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విమల మాట్లాడారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గాయి అంటే ఆ గొప్ప తనం ఎన్ ఎఫ్ఐడబ్ల్యుదే అన్నారు. ఈ విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి పోరు బాటన నడుస్తుందన్నారు. రాజ్యాంగ హక్కులను కాపాడాలని, దేశవ్యాప్తంగా మహిళలకు రక్షణ చట్టాలను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈనెల 28వ తేదీన విశాఖ పట్నం జిల్లా మహిళా సమైక్య మహాసభ జరుగుతుందని, పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న మహిళలు సానుభూతిపరులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశాఖ జిల్లా అధ్యక్షులు బేగం, జిల్లా నాయకులు దేవుడమ్మ, జిల్లా సమితి సభ్యులు అన్నపూర్ణ, పి.జయ, నాగభూషణం, జి.రమణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన బస్సులను నిలిపివేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా ప్రధాన కేంద్రం నుండి మారుమూల గ్రామాలకు కాలం చెల్లిన బస్సులు నడపటం వల్ల ప్రమాదాలకు గురై ప్రయాణికులు ప్రాణాలను కోల్పోయే అవకాశం ఉందని కావున కాలం చెల్లిన బస్సులో స్థానంలో మెరుగైన ప్రజా రవాణా కొరకు అనుకూలమైన బస్సులను నడపాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు కోరారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుండి కోటపాడు మీదుగా దేవరాపల్లి వరకు ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు నడపాలని కోరారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న విశాఖ పట్నం నుండి అనకాపల్లి వరకు బస్సు పాసులను అనుమతించాలని, అనకాపల్లి కాంప్లెక్స్ నుండి రైల్వే స్టేషన్ మీదగా బస్సు సర్వీస్ నడపాలని, హైవే మీదగా వెళ్తున్న అన్ని సర్వీసులు అనకాపల్లి కాంప్లెక్స్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనకాపల్లి కాంప్లెక్స్

నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బస్ సర్వీసు నడపాలని, జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి కాంప్లెక్స్ మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ దుకాణాల్లో కాలం చెల్లిన, నాసిరకం ఆహార సామాగ్రితో అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రయాణికుల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నారన్నారు. తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు, వియ్యపు రాజు, మునగపాక సత్తిబాబు, నరాల శెట్టి సత్యనారాయణ, జీవి రావు, వియ్యపు రమణ, బి.సాయి తదితరులు పాల్గొన్నారు.

కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం
అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల డిమాండ్

విశాలాంధ్ర - నర్సీపట్నం: కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామునాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నర్సీపట్నంలో జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జునరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత, సామాజిక గౌరవం కోసం గ్రామీణ కష్టజీవులకు భూ పంపిణీ జరగాలని, అందుకోసం కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లు, నయా జమీందార్లు, రియల్టర్లు వ్యవసాయ భూములు కబ్జా చేసి స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. దేశంలో 60 శాతం ఉన్న గ్రామీణ కష్టజీవులు, రైతులు, రైతు కూలీలు, కౌలుదారులు, చేతివృత్తుదారులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు నిండిన గ్రామీణ పేదలకు నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి గూనూరు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు లోకవరపు అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రిపిల్లి రమణమ్మ, సహాయ కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మక నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సృజనాత్మక నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో వరల్డ్ ఆర్కిటెక్చర్స్ డేను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సృజనాత్మక నైపుణ్యాన్ని అలవర్చుకుని స్థితిస్థాపక భవనం నిర్మాణంపై దృష్టి సారించాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ఆర్కిటెక్చర్స్ గొప్ప పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సృజనాత్మక ఆలోచనల నుండి గొప్ప గొప్ప నిర్మాణాలు ఏర్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఆర్కిటెక్చర్ విభాగ అధిపతి ఆచార్య విశ్వనాథ కుమార్, గీతం ఆర్కిటెక్చర్ విభాగపు డీన్ డా. విభూతి సత్యదేవి, ఐ.ఐ.ఏ. ఏపీ చాప్టర్ చైర్మన్ విజయ భాస్కర్, ఐ.ఐ.ఏ. విశాఖ చాప్టర్ చైర్మెన్ రైజేష్, పలువురు విభాగపు ఆచార్యులు ట్రిస్ సంస్థ డైరెక్టర్ శాస్త్రి, ఆర్కిటెక్చర్ విద్యార్థులు, పరిశోధకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుధవారం నిర్వహించు జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్ అన్నారు. మండలంలోని జైపూర్ జంక్షన్ కూడలిలోని ఆంగ్ల మాధ్యమ ఆశ్రమ పాఠశాల మైదానాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఆయన వెంట డీఎంహెచ్ఓ జమల్ భాష, అల్లూరి జిల్లా ప్రత్యేక అధికారి రమేష్, ఎంపీడీవో ఉషారాణి, ఏటిడబ్ల్యు మల్లికార్జునరావు, వైద్యాధి కారిణి కరుణ, ఎస్సై సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి హాకీ అకాడమీ ఎంపికలు

విశాలాంధ్ర - నక్కపల్లి: రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా పులివెందులలో ఈనెల 10 నుండి జరిగే టెన్నిస్, హాకీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్ పోటీలలో బాయ్స్ విభాగంలో 12 నుండి 18 సంవత్సరాల వయసు గల వారిని ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో 30 మంది క్రీడాకారులు పాల్గొ న్నారు. ఈ ఎంపికలలో భాగంగా శారీరక దారుఢ్య పరీక్షలు, క్రీడా నైపుణ్య పరీక్షలు పెట్టినట్టు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు ఎల్వి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ కోచ్‌లు రాంబాబు, పీవీ నాగేశ్వరరావు, ఎస్కే రెహమాన్, ఏమినెంట్ స్పోర్ట్సపర్సన్ రమేష్, బియస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి తాతాజీ, రామచంద్రరావు, రంజిత్, కొల్నాటి నానాజీ, ప్రసాద్, ఆకేటి రమణ పాల్గొన్నారు.

డయాలసిస్ రోగికి పింఛను అందజేత

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని పెదముషిడివాడ పంచాయతీ పరిధి పచ్చిగోరువానిపాలెం గ్రామానికి చెందిన డయాలసిస్ పేషెంట్ పి.వరలక్ష్మికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పదివేల రూపాయల పింఛన్‌ను పంచాయతీ ఉపసర్పంచ్ అలమండ వెంకటలక్ష్మి చేతులమీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు జి.వెంకట లక్ష్మి, పావని తదితరులు పాల్గొన్నారు.

జనసేన పీఏసీ చైర్మన్‌ను కలిసిన రాయపురెడ్డి కృష్ణ

విశాలాంధ్ర - వి.మాడుగుల: జనసేన, టీడీపీ పొత్తు నిర్ణయించిన తర్వాత తొలిసారిగా జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని మాడుగుల నియోజకవర్గ జనసేన నాయ కులు రాయపురెడ్డి కృష్ణ కలిశారు. మాడుగుల నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన నిర్ణయాలు గురించి, టీడీపీ క్యాడర్‌తో సమన్వయపరుచుకునే విధానం గురించి చర్చించి మాడుగుల నియోజకవర్గంలో అన్ని విధాల కమిటీలను పూర్తి చేయాలని మనోహర్‌ని రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్‌కుమార్ ద్వారా కోరడం జరిగిందన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర - మల్కాపురం: పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని సీపీఐ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ డిమాండ్ చేశారు. 63వ వార్డు పరిధిలో గల కాకరలోవభగత్ సింగ్ జంక్షన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు చార్జీలు విపరీతంగా పెరగడం సిగ్గుచేటని, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు, సీపీఐ సీనియర్ కామ్రేడ్ నూనెల సూరిబాబు, కామేశ్వరరావు, కనక రాజు, ఆర అప్పారావు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పూర్తి స్థాయిలో నడపాలని, కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ స్టీల్ ఎఐటియుసి గుర్తింపు యూనియన్ ఆధ్వర్యాన స్టీల్ ప్లాంట్ల ప్రధాన భవనం వద్ద ధర్నాను మంగళవారం నిర్వహించారు. అనంతరం స్టీల్ సిఎండి అతుల్‌భట్‌కు స్టీల్ ఎఐటియుసి నాయుకులు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా గుర్తింపు యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్.రావులు మాట్లాడుతూ ఆర్థిక సంస్థలకు వడ్డీలు మరియు ప్రభుత్వానికి పన్నులు చెల్లించిడం వలన ముడి సరుకు కొనుగానులు ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నిర్వహించడానికి, కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ముడిసరుకు సేకరణకు ఉక్కు యాజమాన్యం తక్షణమే ఆదు కోవాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా స్టీల్ ప్లాంట్ పైన ఆధారపడి ఉన్నారని కూడా గమనించాలని కోరారు. కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోమని అన్నారు. సంస్థ కోసం ఇంతకు ముందు కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు వేతన సవరణ, సకాలంలో వేతనాలు చెల్లించాలని, అప్పులను తీర్చడానికి తక్షణ చర్య తీసుకోవాలని వినతిలో కోరారు. ఈ వినతి ఇచ్చివారిలో యూనియన్ నాయకులు మషిన్ రావు, రాజబాబు, గణపతిరావు, విళ్ళా రాంమోహన్‌రావు, పెంటా రావు, బి.కామేశ్వరరావు, బాలకృష్ణ, డివిడే, శ్రీనువాస్ నాయుడు, మహాలక్ష్మి నాయుడు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర - అరకులోయ: స్థానిక గిరిజన భవనంలో రొటరీ క్లబ్ సంస్థ విశాఖపట్నం ద్వారా ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసిన 100 మంది మహిళలకు మంగళవారం శిక్షణ పొందిన ధ్రువ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సంస్థ ప్రెసిడెంట్ డిఎం రావు మాట్లాడుతూ చదువుకోలేని నిరుపేద గిరి మహిళలకు కుట్టు మిషన్లు శిక్షణ అనేక రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. రోటరీ క్లబ్ విశాఖపట్నం సంస్థ కమ్యూనిటీ చైర్ పర్సన్ మణిమాల మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం గిరి బాల నేస్తం క్లబ్ జిల్లా కన్వీనర్ వి.వి.జయ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యాంశేఖర్, రొటరీ క్లబ్ మెంబర్, అశోక్ జైయిన్, రోటరీ క్లబ్ మెంబర్ సభ్యులు, కిల్లో భాగ్యవతి, ట్రైనింగ్ టీచర్ కమిటీ మెంబర్లు కౌసల్య, నిర్మల, రేణుక వసంత, రాధిక, రామలక్ష్మి, సహనాభి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై మంత్రి ఆరా



విశాలాంధ్ర - అరకులోయ: స్థానిక ఎండపల్లి వలస రైల్వే అతిథి గృహంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీరుపై అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎఎస్పీ ధీరజ్, ఐటీడీఏ పాడేరు ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్‌లను మంత్రి విడదల రజినీ అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు, వైద్య శిబిరాలకు వచ్చే వారికి తగిన సౌకర్యాలు ప్రత్యేక చర్యలు నిమిత్తం ఆరా తీశారు. మంగళవారం అరకులోయ పర్యటనకు వచ్చిన ఆమె స్థానిక రైల్వే అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తో అరకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ పాల్గొని గిరిజన ప్రాంతంలో గిరిజన రోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని క్లుప్తంగా వివరించారు.

గీతం వేదికగా యూత్ కాన్‌క్లేవ్-2023

విశాలాంధ్ర - మధురవాడ: భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగంకు అనుబంధంగా గల సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు (సెర్బ్) మరియు ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా జాతీయ స్థాయి యువ సమ్మేళనం "యూత్ కాన్‌క్లేవ్-2023"ని ఈ ఏడాది నవంబర్ 3,4 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మంగళవారం ఆవిష్కరించారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్, డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించి, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని హమాలీల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బి.బలరాం డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గల జీసీసీ గొడౌన్ ఎదుట జెండాను ఆవిష్కరించారు. బి.బలరాం మాట్లాడుతూ జీసీసీలో పనిచేస్తున్న హమాలీలకు కనీస వేతనం లేక కుటుంబ పోషణ దారుణంగా తయారైందన్నారు. కనీస వేతనం 23 వేలు చెల్లించాలని, అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వి.సుబ్బారావు, హమాలీలు కె.శివగణేష్, డి.లైకోన్ ఎస్.దాసు, వి.ప్రసాద్, ఎం.జగన్నాథం, కె.పొదళం కె.బిస్నత్ లు పాల్గొన్నారు.

జి.మాడుగుల: అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పడిన తర్వాత రెండవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిరిజన కార్పొరేషన్ హమాలీల సంక్షేమ సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గొడౌన్ వద్ద ఎర్ర జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీల నాయకుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పండు బాబు మాట్లాడుతూ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 23 వేల రూపాయలు ఇవ్వాలని, హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంబాబు, హమాలీలు నానిబాబు, బాబురావు, శీను బాబు, సురేష్, మోహన్, బుజ్జి బాబు, సాగర్, కిషోర్ మనీషా, త్రినాథ్ పాల్గొన్నారు.



రేవిడి వెంకటాపురంలో గ్రామసభ

విశాలాంధ్ర - పద్మనాభం: రేవిడి వెంకటాపురం గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.విజయ కుమార్ హాజరయ్యారు. గ్రామ సభలో త్రాగు నీరు, మురుగు కాలువలు, విద్యుత్ సరఫరాపై అడిగి తెలుసుకున్నారు. రేవిడి నుంచి అయినాడ వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నంగా వుందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. కార్యక్రమంలో రేవిడి వెంకటాపురం పంచాయతీల సర్పం చులు, ఎంపీటీసీ, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTIFICATION

May it be notified to all the general public that I am Maddi Hemalatha an unmarried daughter of Late Maddi Hari Ram Reddy and pre sently residing at Dr. No.31-8-29/3, Bangaramma Metta, Allipuram, Waltair RS (P.O), Visakhapatnam, Andhra Pra desh as follows:That I am not married so far due to family problems and I was depending on my father's family pension and both of my parents expired and after that I am not having any financial assistance for my day to day maintenance. Hence I app lied for the Family pension as an unmarried daughter from the Railway Administra tion. That my father gave his family particulars for the purpose of Family pension before his retirement from the Railway in which my name was written as Kumari Hemlata where as my name is Maddi Hemalatha. My date of birth was quoted as 01- 3-1966 instead of 02-01-1966. Hence I am now clarifying the above two mistakes which were earlier committed by my late father un intentionally.

Visakhapatnam
Dt:3-10-2023

(MADDI HEMALATHA)

VMRDA **విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

పత్రికా ప్రకటన

అన్‌లైన్ నెం.1167/0059/LP/VMRDA/2023, తేది. 20-09-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా M/s Vaibhav Habitats Private Limited వారు, విశాఖపట్నం జిల్లా, కె.కోటపాడు మండలం, ఆర్లె గ్రామం నందలి సర్వే సంఖ్యలు 84/4p, 5p & 88/p లో ఎకరములు 18.2638 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ అన్‌లైన్ నెం.1167/0059/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేది నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

సామాజిక భవనం ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం, మరిడిమాంబ కోలనీలో 17.43 లక్షలు, జీవీఎంసీ నిధులుతో నిర్మాణమైన సామాజిక భవనాన్ని మంగళవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, పెందుర్తి నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ అన్నంరెడ్డి అజయ్ రాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చందు యాదవ్, గోకివాడ బుజ్జి, యలమంచిలి శ్రీను, జొన్నాడ సాయి కృష్ణ, అబోతు శ్రీను,విజయ్,మరిడి మాంబ కోలని సభ్యులు, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఆర్బీకేల ద్వారా ఎరువుల విక్రయం

విశాలాంధ్ర - మాకవరపాలెం: రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధం చేసిన 250 టన్నుల ఎరువులను విక్రయించినట్టు మాకవరపాలెం మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 15 రైతు భరోసా కేంద్రాలకు యూరియా, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు కలిపి 250 టన్నులు అందుబాటులో ఉంచామన్నారు.

బండారు అరెస్ట్ వెనుక వైసీపీ కుట్ర

విశాలాంధ్ర - భీమిలి: మాజీమంత్రి, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ బండారు సత్యన్నారాయణ మూర్తిని అరెస్ట్ చేయడం వెనుక వైసీపీ ప్రభుత్వం కుట్రకోణం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.

వైకాపా అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో అధికార పార్టీ మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గాని మాట్లాడిన భాష వింటే తెలుగుజాతి సిగ్గుపడేలా ఉంటాయని గంటా నూకరాజు అన్నారు. మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తిని పోలీసులు అరెస్ట్ చేయడంపై గంటా నూకరాజు స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, మంత్రి ఆర్. కే. రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ 41బి, 41ఏ నోటీసులు ఇచ్చి అరెస్టు చేసిన పోలీసులు, వైకాపా నాయకులు ఈ నాలుగున్నరేళ్లలో వారు ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి మాట్లాడిన దుర్భరమైన భాషపై ఎందుకు పోలీసులు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తప్పకుండా న్యాయస్థానంలో బండారు సత్యనారాయణ మూర్తికి న్యాయం లభిస్తుందని అన్నారు.

రైతునేస్తం పురస్కారానికి బంగారు ఝాన్సీ ఎంపిక

విశాలాంధ్ర - కొమ్మాది: ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ డాక్టర్ ఐ.వి సుబ్బారావు రైతునేస్తం పురస్కారానికి నగరానికి చెందిన మిద్దె తోట నిర్వాహకురాలు బంగారు ఝాన్సీ ఎంపికైనట్టు పద్మశ్రీ పురస్కార గ్రహీత, రైతునేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరావు ప్రకటించారు. అక్టోబర్ 14వ తేదీన స్వర్ణభారత్ ట్రస్ట్ ఆత్కూరు, గన్నవరం ,కృష్ణాజిల్లాలో ఈ పురస్కారాన్ని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతుల మీదుగా బంగారు ఝాన్సీ రాణీ అందుకోనున్నారు. రైతు విభాగంలో 15 మంది ,శాస్త్రవేత్తల విభాగంలో 14 మంది, విస్తరణ విభాగంలో 15 మందిని పురస్కార గ్రహీతలుగా రైతునేస్తం వారు ప్రకటించారు. గత ఎనిమిదేళ్లుగా నగరంలోని మధురవాడలో అతి తక్కువ స్థలంలో మిద్దె మీద సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తూ బంగారు ఝాన్సీ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బంగారు ఝాన్సీకి రైతునేస్తం పురస్కారం ప్రకటించడం పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

4 నుండి ధర్మ ప్రచార వారోత్సవాలు



విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చోడవరంలో వేంచేసియున్న శ్రీ స్వయం భూ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈ నెల 04 నుండి 10 వరకు ధర్మ ప్రచార వారోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఈ.ఓ. ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ధర్మ ప్రచార వారోత్సవాలను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్వయం భూ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు, ఉప్పల బాబు తదితరులు పాల్గొన్నారు.

బడి బస్సు పునరుద్ధరించిన ఆర్టీసీ

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం శివారు అన్నవరం వెంకయ్యగారి పేట బీసీ బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ నుండి కొత్తూరు జంక్షన్‌లోని గర్ల్స్ హైస్కూల్ కు వెళ్లేందుకు విద్యార్థినుల సౌకర్యం కోసం ఆర్టీసి అధికారులు బడిబస్సును మంగళవారం నుండి పునరుద్ధరించారు. బస్సు పునరుద్ధరణ అధికారుల దృష్టికి తీసుకు వచ్చేందుకు కృషి చేసిన సిఐటియు నాయకులు గూనూరు వరలక్ష్మి, వి.వి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు ఎస్.వి. నాయుడు, చంద్రశేఖర్, ఉపాధ్యాయ నాయకులు కె. గోవిందు , ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, రమణ తదితరులకు విద్యార్థులంతా కృతజ్ఞతలు తెలియజేశారు.

బంధవీధి హైస్కూల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తనిఖీలు

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో వంటకాలు తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దని సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఎస్.మత్స్య కొండంనాయుడు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నాగూర్ బాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వి.రామకృష్ణ, సీదరి కొండబాబు, సొలభం ఎంపీటీసీ కె.చిన్నారావు, లువ్వాసింగి ఎంపిటిసి జి.సన్యాసిదొర, సచివాలయం కన్వీనర్లు వి.సూర్యప్రకాష్ నాయుడు, బి.బాలయ్య పడాల్, కె.కొండబాబు, ఎం.వెంకటరమణ, వి.రమణారావు, కె.చంద్రపతి, కె.మత్యకొండబాబు, కె.సుమిత్ర పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన

విశాలాంధ్ర - పరవాడ: సంయుక్త కిసాన్ మోర్చ, కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపుమేరకు బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం పరవాడ ఫార్మసిటీలో సీఐటీయూ ఆధ్వర్యంలో బ్లాక్‌డే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ లకింపూర్లో కాల్పులు జరిపి రైతుల మృతికి కారణమైన కేంద్ర సహాయ మంత్రిని బర్తరఫ్ చేయాలని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఏ.బాలకృష్ణ, రొంగలి అప్పారావు, పైలా తాతబాబు, ఎం,సన్యాసిరావు, మంత్రి శ్రీను, చుక్క అక్కునాయుడు, వగ్రిసత్తిబాబు, ఆర్.ఈశ్వరరావు, వి.అప్పారావు, వి.సన్యాసిరావు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణపై అపోహలు వద్దు

విశాలాంధ్ర - నర్సీపట్నం: మున్సిపాలిటీలో రోడ్ విస్తరణపై ప్రజలు అపోహలు చెందవద్దని ఎటువంటి ఆటంకాలు లేకుండా విస్తరణ పనులు సజావుగా సాగుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె విశాలాంధ్ర తో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీలు నిర్మాణాన్ని కూడా మార్కింగ్ శాసనసభ్యులు ఉమా శంకర్ గణేష్ నేతృత్వంలో జరిగిందన్నారు. ప్లాస్టిక్ వాడకం పెరగడం తన దృష్టికి వచ్చిందని దీనిపై స్పెషల్ డ్రైవ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. పారిశుధ్య సిబ్బంది నియామకానికి ప్రతిపాదనలు పంపించామని అవసరమైన సిబ్బందిని ఔట్సోర్సింగ్ విధానంలో తీసుకుంటామన్నారు.

సరికొత్త ఫీచర్లుతో స్కోడా ఇండియా నూతన స్లావియా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలో అత్యంత సురక్షితమైన కార్ల ఉత్పత్తిదారుగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. స్కోడా ఆటో ఇండియా ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించి, వారి ఆదరణను పొందింది స్కోడా ఆటో ఇండియా. అంతేకాకుండా పిల్లలు మరియు పెద్దలు ఇద్దరికీ 5-స్టార్- రేటెడ్ కార్ల రేంజ్ ను 2023 వరకు అందించింది. ఈ సందర్భంగా పోర్ట్ ఫోలియోపై స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రో సాల్క్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ "మా స్కోడా కుటుంబంలోకి ఎక్కువ మంది వినియోగాదారులను స్వాగతించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశంలో పండుగ స్ఫూర్తి సమానంగా ఉంటుందని అన్నారు.

జాతీయ అల్లూరి యువజన సంఘం కార్యదర్శిగా సోమిరెడ్డి రాజు



విశాలాంధ్ర - రాజవొమ్మంగి: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్రలో ప్రాధాన్యత సంతరించుకున్న అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి నుండి జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శిగా సోమిరెడ్డి రాజును ఎన్నుకోవడం జరిగిందని సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలియజేశారు. ఆదివారం గాంధీ జయంతి రోజున అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగలలో సంఘం జాతీయ మహాసభ జరిగిందని, అందులో 60 మందిని నూతన కార్యవర్గంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

ఉక్కు బ్లాస్ట్ ఫర్నేస్ విభాగానికి స్వచ్ఛ భారత్ అవార్డు



విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్వచ్ఛభారత్ లో భాగంగా విశాఖ ఉక్కులో నిర్వహించిన స్వచ్ఛతా పట్వాడా పోటీల్లో ఉక్కు బ్లాస్ట్ ఫర్నేస్ విభాగానికి మొదటి బహుమతి లభించింది. నిన్న గాంధీజయంతి సందర్భంగా ఉక్కునగరంలో జరిగిన కార్యక్రమంలో ఉక్కు సి.యం.డి అతుల్ భట్ బ్లాస్ట్ ఫర్నేస్ విభాగాధిపతి సందిప్ కుమార్ భట్టాచార్యకు మెమెంటోని అందజేసారు. బ్లాస్ట్ ఫర్నేస్ స్వచ్ఛభారత్ టీం సభ్యులు హుస్సేన్, కె.ఎల్ ప్రసాద్, యం. శరత్, డా. రాజా రావు, సుందర్ కుమార్, రాంబాబులను ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ ఇంచార్జ్ బి కృష్ణారావు, మెకానికల్ విభాగాధిపతి వి వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి అజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ పి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఎటపాక: గుండాల ఎంపిటిసి ఎటపాక మండలం గుండాల సచివాలయం గ్రామసభల్లో భాగంగా మంగళవారం స్థానిక సర్పంచ్ గుండి సీతాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభ నిర్వహించారు. గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ గ్రామ సభలో సచివాలయ సెక్రెటరీ ఇప్పటివరకు పంచాయతీలో ఉన్న డబ్బులకు జమా ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేశారు. గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని ప్రభుత్వ పథకాల ద్వారా సచివాలయ పరిధిలో ఎంతమంది లబ్ధిదారులు, ప్రభుత్వ నుంచి ఎంత లబ్ధి పొందుతున్నామో అనే విషయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు కాకాని సురేష్, ముత్తి బోయిన రాము, సచివాలయ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి

విశాలాంధ్ర - హుకుంపేట: నిరుపేదలందరికీ సౌకర్యం కల్పించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెప్పారు. మండలంలోని శోభకోటలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ శిబిరంలో 466 మంది వ్యాధిగ్ర స్తులు పాల్గొనగా వారికి బిపి ,షుగర్, టెల్ స్ట్రోక్ తో పాటు వివిధ రకాల సంబంధించిన వ్యాధులపై ప్రత్యేక వైద్య అధికారులు వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, ఎంపీపీ కూడా రాజుబాబు,జెడ్పిటిసి రేగం మత్యలింగం, ఎంపీడీవో వెంకటరావు, ఎంఈఓ చెల్లయ్య, ఈవోపీఆర్డి అశోక్ కుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ శివమణి సాయి, డాక్టర్ దేవిప్రసాద్, డాక్టర్ జగనాదం, డాక్టర్ ప్రశాంత్, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్ర మణి దేవి, ఎం పి హెచ్ ఎస్ సాంబశివరా వు, జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఓంటుబు శామ్యూల్, జెసిఎస్ మండల ఇన్చార్జి రామకృష్ణ, ఐసిడిసిబ్బంది ,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ కుమారి కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపి.ఎం.ఎస్.ఎం. ఈ డిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ గారి ఆదేశాల మేరకు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బెహరా భాస్కర రావు గారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఆరోగ్యం ప్రధానం ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి. అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ ఎఫ్ ఓ ఏ టీం రాజేష్, కోదండరావ్, 91, 92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, ఆర్పీలు, ఏ ఎన్ ఎం లు, ఆశ వర్కర్లు, వాలంటీరీలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగుల మండలం జాలంపల్లిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 500 మంది రోగులకు వైద్యం అందించారు. జిల్లా వ్యాధి నిరోధక అధికారి వై.మురళీధర్, ఆర్థోపెడిక్ అభినయ్, జనరల్ ఫిజీషియన్ దివ్య, మెడికల్ అధికారులు ఏవి.రాజ్ కుమార్, వై లీలాప్రసాద్, కింతలి పిహెచ్‌సి వైద్యాధికారి మాలంనాయుడు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పివి.రత్నం, ఎంపిడిఒ మీనాకుమారి, వైస్ ఎంపిపి రాజారాం, జెడ్పీటీసీ రమణమ్మ, గ్రామ సర్పంచ్ దార మల్లేశ్వరి చిన్ని, హెచ్ఎం అనంత లక్ష్మి, చైర్మన్ సూరిబాబు, హెల్త్ అసిస్టెంట్ అల్లూరి, డాక్టర్ వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలోని గణపర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య సురక్ష కరపత్రాలను ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి .హేమంత్, జిల్లా సహకార సంఘం మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు , గ్రామ సర్పంచ్ చదరం నాయుడు, సర్పంచులు దొడ్డి సూరప్పారావు , అయినంపూడి విజయభాస్కర రాజు, వైస్ ఎంపిపి బోజా శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు, ఎంపిటిసి కాండ్రేగుల కిరణ్, పిఎసిఎస్ మునగపాక పర్సన్ ఇంచార్జ్ కోనపల్లి రామ మోహనరావు, చూచుకొండ పర్సన్ ఇంచార్జ్ పెంటకోట హరేరామ, జిల్లా పార్టీ నాయకులు బొడ్డపు శ్రీరామమూర్తి, నాయకులు కాండ్రేగుల జగన్ అల్లవరపు రమణబాబు, చదరం అప్పలనాయుడు, గుంట్ల అప్పారావు, కొయిలాడ జగదీష్, బొడ్డేడ లిల్లీ, సోషల్ మీడియా కన్వీనర్ కాండ్రేగుల రాజు పాల్గొన్నారు.

జి.మాడుగుల: జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజనులకు ఓ వరం లాంటిదని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలం కె.కోడాపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కె.కోడపల్లి సచివాలయం పరిధిలో 650 పైగా టోకెన్లు జనరేట్ చేసి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.కోడాపల్లి సర్పంచ్ ఎం.చిలకమ్మ, మండలాధ్యక్షులు ఎస్. మత్స్యకొండంనాయుడు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగ రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక జడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ కొర్ర పద్మ, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నాగూర్ బాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి రామకృష్ణ, గెమ్మిలి సర్పంచ్ సీదరి కొండబాబు, సొలభం ఎంపీటీసీ కె.చిన్నారావు, లువ్వాసింగి ఎంపిటిసి జి.సన్యాసి దొర, సచివాలయం కన్వీనర్లు వి.సూర్యప్రకాష్ నాయుడు, బి.బాలయ్య పడాల్, కె.కొండబాబు, ఎం.వెంకటరమణ, వి.రమణారావు, కె.చంద్రపతి, కె.మత్యకొండబాబు, కె.సుమిత్ర, గృహసారథిలో వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడును విడుదల చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల చేయాలని కోరుతూ మండలంలోని అరట్లకోట గ్రామంలో ఓరు గుంటాలమ్మ ఆలయంలో నాయకులు పూజలు చేశారు. పట్టణంలోని 3వ సెగ్మెంట్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, పల్లా విలియం కేరి, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, జూరెడ్డి ప్రసాద్, లెక్కల గోవిందు, కురందాసు శివ, గొర్ల లక్ష్మీనారాయణ, కట్టా శ్రీను, మలిపెద్ది వెంకటరమణ, గుల్లా నాగరాజు, గుల్లా దివ్య, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగుల నియోజవర్గం కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి జరుగుతున్న అన్యాయానికి, అక్రమ రిమాండ్‌కి నిరసనగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి.కుమార్ ఆధ్వర్యంలో 21వ రోజు మంగళవారం వినూత్నంగా నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పివిజి.కుమార్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు రాజకీయ చరిత్ర కలిగిన నిప్పులాంటి చంద్రబాబు మీద అవినీతి మచ్చ మోపాలని నెపంతో ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి సైకో జగన్ వ్యూహరచన చేసి అధికారాన్ని వాడుకుంటూ నారా చంద్రబాబునాయుడు మీద అవినీతి మచ్చ మోపాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ ఉందూరు దేముడు, క్లస్టర్ ఇంఛార్జిలు పేరపు కొండబాబు, యూనిట్ ఇంఛార్జిలు అప్పాన రమణ, మజ్జి బాబ్జీ, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి జూరెడ్డి రాము, రాష్ట్ర పార్టీ ఐటిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీలు పైలా నారాయణమూర్తి, చింతా సాంబమూర్తి పాల్గొన్నారు.

డుంబ్రిగూడ: రాష్ట్రంలోని అహంకార పరిపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చెప్పారు. మండలంలోని రంగేళి సింగ్, తూటంగి, గుంటగనెల, గుంటసీమ నాలుగు పంచాయతీల ప్రజానీకం గుంట సీమ పంచాయతీ కేంద్రంలోని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిరాహార దీక్షను మంగళవారం చేపట్టారు. చంద్రబాబునాయుడు హయంలో నైపుణ్య అభివృద్ధి సెంటర్లు ద్వారా శిక్షణ పొంది అనేకమంది నిరుద్యోగులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహం, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, టీడీపీ నాయకులు శెట్టి జక్కయ్య, నన్నారావు, పరశురాం, త్రినాథ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా 75వ వార్డులో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 75వ వార్డులో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఈ రోజుతో 14రోజులకు చేరుకున్నాయి. ఈ రోజు రిలే నిరాహారదీక్షలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, దోమ్మేటి అప్పారావు, పులి శ్రీరామ రెడ్డి, పులి పెరుమాళ్ రెడ్డి, అప్పన్న, శ్రీమునిరీ శ్రీనివాస రావు, ఉరుకుటి వెంకట రావు ,పెంటయ్య, దోమ్మేటి పెరుమాళ్, బస అప్పల రెడ్డి, సోము నాయుడు , జనసేన నాయకులు కోన చిన అప్పారావు, ఉరుకుటి రమణయ్య,ములకలపల్లి వంశీ, రవీంద్ర రెడ్డి, నీలాపు శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో రేవంత్‌కు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - ఆనందపురం: కరాటే ఛాంపియన్షిప్ ఆర్గనైజ్డ్ జాతీయ స్థాయిలో బైలెక్కి మార్షల్ ఆర్ట్స్ స్థలం హైదరాబాదులో నిర్వహించడం జరిగింది. ఈ కరాటే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీం తరపున కుప్ప రేవంత్ కుమార్ (6) ఖాతా విభాగంలో గోల్డ్ మెడల్, కోమటి విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. టీ సాత్విక్ (5) కోమతి బి విభాగంలో బ్రౌన్ మెడల్ సాధించడం జరిగింది. కోచ్ అయినటువంటి టి సాయికుమార్ కూడా 9 సంవత్సరాల తర్వాత ఒక టోర్నమెంట్లో పాల్గొనడం జరిగింది. గోల్డ్ మెడల్ పాటు గ్రాండ్ మాస్టర్ ఛాంపియన్షిప్ 10,000 రూపాయలు గెలవడం జరిగింది. వీరిని జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుప్పా రాజశేఖర్, కుప్పా రామ్ లక్ష్మి, మెరుగు రాము, ఫౌండేషన్ సభ్యులు రైల్వే స్టేషన్‌కి వెళ్లి ఘనంగా స్వాగతం పలికారు.

మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్లాక్ డే

విశాలాంధ్ర - వై.రామవరం: కేంద్ర కమిటీ రైతు కార్మిక సంఘాల పిలుపుమేరకు బ్లాక్ డే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.శాంతిరాజు మాట్లాడుతూ రైతులపై కాల్పులు జరిపి రైతుల ప్రాణాలను బలి తీసుకున్న ఘటనకు బాధ్యుడైన మంత్రిని ఈ నాటికి వరకు బర్త్ రఫ్ చేయనందుకు నిరసనగా దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాన్య ప్రజలపైన పన్నుల భారాన్ని పెంచుతూ, కార్పొరేట్లకు ఐ.టి,ఎక్సైజ్, కస్టమ్స్, కార్పొరేట్ టాక్సుల పైన లక్షలాది కోట్ల రూపాయల రాయితీలను ఇస్తున్నదని అన్నారు. ఈ బ్లాక్ డే నిరసన కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు గడుతురి, మల్లిఖార్జునరావు, సీఐటీయూ, ఆశావర్కర్లు, యూనియన్ కె.వీరలక్ష్మి, జె.నూకరత్నం, పి.పండమ్మ, ఎస్.గంగాదేవి, డి.పొట్టమ్మ పాల్గొన్నారు.

సీలేరులో ఆశా డే

విశాలాంధ్ర - సీలేరు: సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా సమీక్ష సమావేశం(ఆశ డే కార్యక్రమం) నిర్వహించారు. గర్భిణీలను, బాలింతలను, నవజాత శిశువులను, 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న కిశోర్ బాలికలకు, రక్తపోటు, మధుమోహం, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ఈ నెల 3న దుప్పులవాడలో జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య శిబిరానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.త్రినాథ్, హెల్త్ అసిస్టెంట్ కుపేంద్ర, ఏఎన్ఎంలు కెవిఎన్.కుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

4న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెంలో ఈ నెల 4న బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు నిర్వాహకుడు శివమనోహర్‌నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆంధ్రాబ్యాంక్ పక్కన ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరానికి విశాఖ శంకర్ ఫౌండేషన్ వైద్యులు హాజరై పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన జెడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల 2ను ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ అరబీరు సుభద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధనను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థితో మాట్లాడుతూ విద్యాబోధన ఏ విధంగా జరుగుతుందనే అంశంపై ఆరా తీశారు. అనంతరం సుభద్ర ఉపాధ్యాయ అవతారమెత్తి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. సుభద్ర మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మార్పులు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్ , జోలపుట్టు సర్పంచ్ నీలకంఠం కార్యకర్తలు పాల్గొన్నారు.

కోయబాల సాహిత్య అభివృద్ధికి కోయాత్తోర్ బాట నిరంతర కృషి

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ పరిధిలోని రామన్న పాలెం గ్రామంలో అయిదు రోజుల కోయ బాల సాహిత్య సెమినార్ సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 2 వరకు జరిగింది. కొయాత్తోర్ బాట ఆధ్వర్యంలో కొత్త బాల సాహిత్య సృజన జరిగింది. గత ఫిబ్రవరి లో జరిగిన కార్యశాల కు కొనసాగింపుగా ఈ కార్యశాల జరిగింది. ఇంతకు ముందు రచించిన బాల

గేయాలను ఈ 7 నెలల కాలంలో క్షేత్ర పరీక్ష చేయడం జరిగింది. ఈ కోయ భాషా ప్రాజెక్టుకు సారథ్యం వహిస్తున్న జి.యాదయ్య ఈ కార్యశాలకు గైడ్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కోయత్తోర్ బాట సహ వ్యవస్థాపకులు, ప్రాజెక్టు సమన్వయకర్త జి.యాదయ్య, కోయ భాష వాలంటీర్స్ తెల్లం కృష్ణ, దుమ్మిరి సురేష్ మోసం సత్యనారాయణ, కోయత్తోర్ బాట సహ వ్యవస్థాపకులు, రచయిత్రి దుమ్మిరి భీమ్మమ, సోడే మురళీ, ఒగ్గు ముత్తయ్య, తెల్లం రమేష్, బి.చందు, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటరు జాబితా సవరణ

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: ఓటరు జాబితా సవరణ-2024 కార్యక్రమం జిల్లాలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కాగా రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం - 2024, రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు ,అభ్యంతరాలు, మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్, బదిలీ చేయబడినఓటర్లు, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్ , ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎన్నికల జాబితా సవరణ 2024 ప్రగతిపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

చందకలో గడప గడపకు

విశాలాంధ్ర - ఆనందపురం: గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మండలంలో చందక పంచాయతీ పరిధిలో శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు గడపగడపకు వెళ్లి మాట్లాడటం జరిగింది. అందులో భాగంగా చందక పంచాయతీ రెడ్డివారి కల్లాల వద్ద మంచినీటి సమస్యపై, అలాగే విద్యుత్ సమస్య రెండు ట్రాన్స్ఫార్మర్లు కావాలని కోరారు. అలాగే సుంకర, లోడగలవారి కల్లాలు వద్ద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇంచార్జ్ మహేష్, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, రౌతు వెంకట్రావు, బొట్ట రామకృష్ణ, సర్పంచ్ బంక శ్రీను, ఎంపిటిసి అప్పలనాయుడు, లోలుగు రాజు, పాలూరు అప్పలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎంపీటీసీ జనసేనలో చేరిక

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో నాగవరానికి చెందిన అధికార వైఎస్ఆర్ పార్టీ ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాస్‌రావు, అదేవిధంగా మాజీ వైస్ సర్పంచ్ వైఎస్ఆర్ పార్టీ నాయకుడు అప్పికొండ సతీష్‌లు జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎలమంచిలి నియోజక వర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అధికార పార్టీ నుండి గ్రామస్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీలుగా గెలిచి కనీసం వంద మీటర్లు సిమెంట్ రోడ్డు గాని డ్రైనేజీ గాని నిర్మించలేకపోయామని కనీసం వీధిలైట్లు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నామని బాధపడుతూ నేడు ఎంపీటీసీ శ్రీనివాసరావు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాకకు చెందిన పలువురు జనసేన పార్టీ నాయకులు, మునగపాక మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో భారీ వర్షం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురుస్తుంది. మంగళవారం

మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆకాశం మేఘావృతం అయి వర్షం ప్రారంభమైంది. సుమారు గంటన్నర పైగా వర్షం కొట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎస్. రాయవరం తిమ్మాపురం, పెద గుమ్ములూరు ధర్మవరం తదితర గ్రామాల్లో భారీ వర్షంతో నీరు రోడ్డుపై ప్రయాణించింది. ఈ వర్షం వల్ల ప్రజలతోపాటు రైతులకు కాస్త ఉపశయము కలిగించింది.

రాయితీ అమ్మకాలతో అమేజాన్ ఫ్రెష్ సూపర్ వేల్యూ డేస్

విశాలాంధ్ర- విశాఖ సిటీ : ప్రపంచ కప్ సీజన్ మరియు పండగలు ఆరంభమవుతున్న నేపధ్యంలో. , 1 నుండి 7 అక్టోబర్ వరకు అమేజాన్ సూపర్ వేల్యూ డేస్ తో తాజా పండ్లు, కూరగాయలతో, మరియు ప్యాంట్రీ అవసరాలతో ఎన్నో స్నాక్స్ మరియు ప్రత్యేకంగా రూపొందించబడిన వంటకాలతో అందుబాటులోకి తీసుకువచ్చింది. గేమ్-నైట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నా లేదా మీకు ఇష్టమైన టీమ్ సోలో ను ప్రోత్సహిస్తున్నా, గొప్ప ఆఫర్స్ కి మీరు ఖచ్చితమైన గేమ్-టైమ్ చిరుతిండ్లు ఉన్నాయి. నిత్యావసరాలు, ప్యాకేజ్ ఫుడ్స్, పర్సనల్ కేర్ మరియు బేబీ మరియు పెట్ కేర్ ఉత్పత్తులు పై 45 శాతం వరకు తగ్గింపు పొందచ్చు.

నాటుసారా ధ్వంసం

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలో ముసిడిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో నాటు సారా తయారీ చేస్తున్న కేంద్రంపై దేవరాపల్లి యస్సై డి.నాగేంద్ర తమ సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు.



తయారు చేస్తున్న నాటు సార బట్టిపై జరిపిన దాడుల్లో సుమారు ఐదువందల లీటర్ల సారా తయారికి సరిపడా పది డ్రమ్ముల్లో యూరియా బెల్లం కలిపిన రెండు వేల ఐదు వందల లీటర్ల బెల్లం పులుపును వంట సామాగ్రిని ద్వసం చేసారు. ఈ దాడుల్లో దేవరాపల్లి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కేసులపై గవర్నర్ స్పందించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో జగన్ రెడ్డి చేస్తున్న కల్తీ మద్యం,ఇసుక, భూ మాఫియాలపై పోరాడుతున్నందుకే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ప్రతిపక్ష నాయకులపై జగన్ రెడ్డి పెడుతున్న అక్రమ కేసులపై గవర్నర్ చర్యలు తీసుకోవాలి అని అన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజల హక్కులు కాలరాస్తుందని ఆరోపించారు.డీజీపీ గా రాజేంద్రనాథ్ రెడ్డి భాధ్యతలు చేపట్టిన నుండీ రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయనీ ఆరోపించారు.బీసీలపై కక్షతోనే సైకో జగన్ రెడ్డి మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణమూర్తిపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. 2024 ఎన్నికలు తరువాత అవినీతి వైకాపా మంత్రులు,ఎమ్మెల్యేలు జైలుకి వెళ్ళడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు, మళ్ళ సురేంద్ర, బిఎస్ ఎం.కె జోగీ నాయుడు, పోలారపు త్రినాథ్,కొణతాల రత్న కుమారి, మారిశెట్టి శంకరరావు, పిట్లా రాజు, ఎం ఎస్ ఎన సత్యనారాయణ, తిప్పాన అప్పారావు, ఎర్రంశెట్టి కార్తీక్, ఆళ్ల జగన్, పెంటకోట వర ప్రసాద్, భాను చంద్ర అఖిల్,గణేష్, మోహన్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌డబ్ల్యుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: గత 8 ఏళ్ల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న తమ సీహెచ్‌డబ్ల్యులకు ఆశ కార్యకర్తలుగా ప్రమోట్ చేయాలని కోరుతూ మంగళవారం మండలంలో పర్యటనకు వచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికు కలిసి సిహెచ్డబ్ల్యులు జె.పద్మ, లక్ష్మీలు లిఖితపూర్వకంగా వినతి అందించారు. ఆశ కార్యకర్తలతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నామని తమకు నెలకు 3000 రూపాయలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. అనంతరం స్థానిక ఎంపీపీ శెట్టి నీలవేణి మంత్రికు వినతి పత్రం అందజేస్తూ అనంతగిరి 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్. మదీనా, వైసిపి మండలాధ్యక్షుడు ఆర్.స్వామి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన వానపల్లి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ను మంగళవారం క్యాంప్ ఆఫీస్ లో దేవరపల్లి జెడ్పి టిసి కర్రి సత్యం తో

వైసీపీ జిల్లా వాణిజ్యా విభాగ అధ్యక్షుడు వానపల్లి ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో వ్యాపారల్లో జరుగుతున్నాలాభ,నష్టాలు గురించి మంత్రి అడుగగా, అంత ఆశజానకంగా లేవని, ఆన్లైన్ వ్యాపారాలు వలన చెలామంది ఇబ్బంది పడుతున్నారని , చేనేత లు చెలామంది వారి వృత్తి లాభందయకంగా లేకపోవడం వలన వలసలు పడుతున్నారని అన్నారు. కలిసినవరిలో, వానపల్లి బంగారయ్య, గొర్లె ఈశ్వరరావు తదితరులు వున్నారు.

నేడు జగనన్నకు చెబుదాం కార్యక్రమం

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ నెల 4న మాడుగులలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాడుగుల తహశీల్దార్ వివి.రత్నం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి హాజరవుతారని చెప్పారు.

వైసీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోమటి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు కోలా గురువులు నియమించారు. జీవీఎంసీ 87వ వార్డుకు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోమటి శ్రీనివాసరావు నియమించినట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కోమటి శ్రీనివాసరావు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ తిప్పల వంశీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి

విశాలాంధ్ర - జీకే వీధి: అంతర్ల మండల పరిషత్ పాఠశాల అవరణంలో ఈనెల 20న నిర్వహించే "జగనన్న ఆరోగ్య సురక్ష" వైద్య శిబిరాన్ని రోగులతో పాటు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి వెంకట్ మహేష్ అన్నారు. మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో రెండు గ్రూపులుగా ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఆరోగ్య కార్యకర్త (ఏఎన్ఎం) కోపూరు విజయలక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పి ఇటంశెట్టి లక్ష్మి, ఆశా కార్యకర్త తూబెరి నూకరత్నం, అంగన్వాడీ కార్యకర్త పుట్టపల్లి నాగరత్నం, ఆయా రామతల్లి, గ్రామస్తులు ఉన్నారు.

అమ్మా..భాగ్యమ్మా.. స్పందించవేమమ్మా

విశాలాంధ్ర - కొయ్యూరు : నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వైసీపీ నేతలు డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్న స్పందించవేమమ్మా అంటూ జనసేన మండల అధ్యక్షుడు లక్ష్మణ్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని ప్రశ్నించారు. జనసేన బూత్ కమిటీ చైర్మన్ బుజ్జిబాబు, సభ్యులు శ్రీను నివాస్ నాగార్జున సుధీర్ తదితరులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో

మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక నిరుద్యోగ యువతకు ఉపాధి లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. గిరిజన నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వైసిపి నేతలు లక్షలాది రూపాయలు దండుకుని మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జనసేన పాడేరు అరకు నియోజకవర్గాలు ఇన్చార్జ్ ఒంపూరు గంగులయ్య బాధితులతో నేరుగా సమావేశం ఏర్పాటు చేసి పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై తక్షణం స్పందించకుంటే బాధిత నిరుద్యోగుల పక్షాన పోరాటానికి తాము సిద్ధంగా ఉన్నామని జనసేన మండల నేతలు పేర్కొన్నారు.

స్టీల్ కార్మికులకు తక్షణం వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్ కార్మికులకు తక్షణం జీతం చెల్లించాలని స్టీల్ సీఐటీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు.రామస్వామి డిమాండ్ చేశారు. స్టీల్ సీఐటీయూ ఆధ్వర్యంలో డైరెక్టర్ (పర్సనల్), డైరెక్టర్ (ఫైనాన్స్) సురేష్ చంద్ర పాండేకు వారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్ సీఐ టీయూ ప్రధాన కార్యదర్శి యు.రామ స్వామి మాట్లాడుతూ కార్మికులకు తక్షణం జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్, స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు, కె.గంగాధర్, యు.వెంకటే శ్వర్లు, టివికె రాజు, మరిదయ్య, రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

విశాలాంధ్ర - అరకులోయ: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసుల పెట్టినా కడిగిన ఆణిముత్యముల బయటకు వస్తారని పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు అన్నారు. చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షా శిబిరంలో మంగళ వారం దాసుబాబు పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్ట్ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓరో లేక జగన్మోహన్ రెడ్డి పాల్పడుతున్న అకృత్యాలపై నిరసన భారీ ఎత్తున వ్యక్తం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్జ లక్ష్మి, కొర్ర నీరజ, బొరి బొరి లక్ష్మి, భారతి, వార్డ్ మెంబర్ త్రినాథ్, పాడి చందు, రాజు, ఎంపీటీసీ కుమార్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం :టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై కావలని ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేసిందని అనకాపల్లి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అన్నారు. మంగళవారం మండల లో దార్లపూడి గ్రామంలో టిడిపి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేసి యువత కు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పని చేసిన అనుభవం ఉన్న నాయకుడు చంద్ర బాబు అని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి సుభాషిని, టిడిపి మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం, నక్కపల్లి టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, కోటవురట్ల టిడిపి అధ్యక్షుడు జానకి శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, అల్లు నరసింహమూర్తి, తన్నీరు ఎరకయ్య, కొప్పిశెట్టి బుజ్జి, పోలిశెట్టి శ్రీను, రాము, అల్లు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రజారోగ్యమే వైయస్సార్, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ల లక్ష్యమని, పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం చేరువ చేయాలన్నదే వైకాపా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ కోరాబు అనుష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని పెదబరడ పంచాయతీలో ఆ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజు ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆ పంచాయతీ కార్యదర్శి కే పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలన్నదే వైకాపా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సీనియర్ వైద్యాధికారిణి సుధాశారద ఆధ్వర్యంలో 225 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ రవి, ఉప తహసిల్దార్ గిడ్డి రాజ కుమార్, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి బోడం నాయుడు, పెదబరడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బాలన్న, వైద్య, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, అంగన్వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అనంతగిరి: అనంతగిరి మండలం కొండిభ పంచాయతీ కొండిభ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షను అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానేశ్వరితో మాట్లాడుతూ రోగుల పరిస్థితుల తాత్కాలిక దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన రోగులను చికిత్సలు అందించాలని అన్నారు. అనంతగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సంతోష్ కుమారి ఆధ్వర్యాన శిశు సంక్షేమశాఖ పౌష్టికాహార పదార్థాలు, కూరగాయల పౌష్టికాహారం కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎ.వి.వి.కుమార్, సర్పంచ్ పంచడి పున్నమ్మ, సూపర్‌వైజర్లు సత్యవతి, శాంతిప్రియా, అంగన్వాడి టీచర్లు పి.మంజుల, కె.లక్ష్మి, వైసిపి నాయకులు శెట్టి గంగాధరస్వామి, గుజ్జెల మద్దుసుధన్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరు అమానుషం: బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: చట్ట ప్రకారం పని చేయవలసిన జిల్లా పోలీసు యంత్రాంగం జగన్ రెడ్డికి సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతో తమకు నచ్చని వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం ఒక ఆనవాయితీగా పెట్టుకోవడం చూస్తే పోలీసులపై 2019 వరకు ఉన్న నమ్మకం సన్నగిల్లినట్లుగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరగడం దౌర్భాగ్యమని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పోలీసులపై విరుచుకు పడ్డారు. పోలీస్ స్టేషన్ కి ఒక ఫిర్యాదు దారుడు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేసి ముందస్తు నోటీస్ ఇవ్వడం గానీ డైరెక్ట్‌గా పిలిపించి మాట్లాడడం గాని పోలీస్ చర్యలో భాగంగా నిత్యం జరుగుతున్న ప్రక్రియను పక్కనపెట్టి ఒంటెద్దు పోకడగా ఒక్క తెలుగుదేశం పార్టీ జనసేన శ్రేణులపై నాయ కులపై అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించి ప్రతిపక్షాలపై అక్రమ కేసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం అరెస్టు తర్వాత థర్డ్ డిగ్రీ ప్రయోగించడం తగదన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా అనకాపల్లి జిల్లాలో ప్రతి పక్ష పార్టీలు నిర్వహించే సభలు సమావేశాలు జరగనీయకుండా గృహనిర్బంధనలు, రోడ్డు మీదకు వస్తే అరెస్టులు చేసి కేసులు నమోదు చేయడం, పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను ఉద్యమ సమయంలో అరెస్టులు చేయడం అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి మహిళా వాలంటీర్ల పోలీసులు అరెస్టు చేయడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికి ఉందా ఖూనీ అయిందా అనిపిస్తోందన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు నడిపల్లి గణేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆళ్ల రామచంద్ర రావు, సాంస్కృత విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెనుమత్స సాయి రాజు, జిల్లా టీఎస్టీ యూసీ సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పొరపాట్లు లేకుండా రూపొందించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఓటరు జాబితా సవరణ-2024 కార్యక్రమం జిల్లాలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం - 2024, రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, అనోమలిస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, డిఆర్వో కె.మోహన్ రావు, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, బాస్కర్ రెడ్డి ,ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

నృత్యాల పోటీలలో విజేతలకు అభినందన

విశాలాంధ్ర - అరకులోయ: ఇటీవల పాడేరులో జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో జానపద నృత్యాల కేటగిరీలో తృతీయ స్థానం గెలిచిన అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులను అరకులోయ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్‌ల ఆధ్వర్యంలో అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భరత్ నాయక్ మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఆసక్తితో కలలను పెంపొందించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు,ఎన్ ఎస్ ఎస్ పిఓ లు నాగబాబు, విజయలక్ష్మి,కళాశాల సిపిడిసి మెంబర్ రామరాజుచటారి, కళాశాల బోధన సిబ్బంది బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని సోములగూడెం బాలికల హాస్టల్‌ను మంగళవారం ఎం.పి.పి. కారం లక్ష్మి, సర్పంచ్ కారం బుచ్చమ్మ సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థినీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నైట్ వాచ్మెన్ లేదని, సంవత్సరం నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయటం లేదని, 6, 7 తరగతి చదువుతున్న పిల్లల హాస్టల్‌లో కరెంటు లేదని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వద్లాది రమేష్, ఆసు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కోడూరు సత్యవతి అన్నారు. మండలంలోని జైతవరం గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గాంధి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గోపి 2023 24 సంవత్సరాలకు గాను బడ్జెట్ ను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈర్ల చైతన్య, టెక్నికల్ అసిస్టెంట్ పాత్రుడు, వీఆర్వో గౌరీశంకర్, వీఆర్పి లక్ష్మీనాయుడు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ గురువుకు సత్కారం

విశాలాంధ్ర - రావికమతం: పాఠ్య పుస్తకాల రచయిత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అయిన డాక్టర్ సూరెడ్డి మహేశ్వరరావుకు స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ గుంటూరు వారు ఆంధ్ర యూనివర్సిటీ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం రావికమతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న డా.మహేశ్వరరావు విద్యా రంగంలో విశేషమైన సేవలు అందించినందుకు ఈ గురు స్పందన పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఇదా శామ్యూల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ విద్యా విధానంతో ఇక్కట్లు

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఆన్ లైన్ విధానపు విద్యతో అటు తల్లిదండ్రులు, ఇటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వాలు విద్యార్థులకు వివిధ కళాశాలల్లో సీట్లు కేటాయించినప్పటికీ, సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఆ కళాశాలలలో విద్యను అభ్యసించేందుకు కళాశాల యాజమాన్యాలు ఆశ్రమ వసతి గృహ సౌకర్యం కల్పించకపోవడంతో పల్లెటూళ్ళ నుండి పట్టణాలు, నగరాల్లో విద్యను అభ్యసించేందుకు పట్టణాలకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగానూ, వారి తల్లిదండ్రుల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్క వలె తయారైంది. ఈ సమస్యపై ప్రభుత్వాలు దృష్టి సారించి ఆన్ లైన్ ద్వారా సీట్లు కేటాయించిన విద్యార్థినిలకు కళాశాలకు చెందిన వసతి గృహాలలోనే వసతి సౌకర్యం కల్పించాలని విద్యార్థినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ, జెడ్పీటీసీ

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని కోణం గ్రామంలో బాలయోగి గురుకుల పాఠశాలను ఎంపీపీ కూరచా జయమ్మ, జడ్పిటిసి లాలం శారదావరలక్ష్మిలు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలలో విద్యార్థులకు అందిస్తున్న మెమోను వంటలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడి బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో కూరచా నారాయణమూర్తి, లాలం జానకిరామ్, వైస్ ఎంపీపీ కిమిడి చిన్నమ్మలు, ఎం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ రహితంగా మీషో ప్లాట్‌ఫారమ్ రూపకల్పన

విశాలాంధ్ర- విశాఖ సిటీ: భారతదేశంలోని ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో, జీ ఎస్ టీ యేతర విక్రేతల కోసం ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించినట్లు ప్రకటించింది. ప్లాట్‌ఫారమ్ గణనీయమైన సాంకేతిక అనుసరణలను చేసింది, దీని వలన జీ ఎస్ టీ యేతర విక్రేతలు అక్టోబర్ 1, 2023 నుండి ప్లాట్‌ఫారమ్‌లో విక్రయాలను ప్రారంభించేలా చేస్తుంది. జీ ఎస్ టీ కౌన్సిల్ ఇటీవల చేసిన ప్రకటనకు ప్రతిస్పందనగా ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను నాన్-బోర్డ్‌లో ఉంచదానికి అనుమతిస్తుంది.

రాజేష్ శర్మకు సోషల్ వర్కర్ అవార్డు

విశాలాంధ్ర - పెందుర్తి: బ్రాహ్మణ సంక్షేమ వేదిక తృతీయ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఉప్పల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో వైజాగ్ కు ప్రముఖ వేద పండితులు ఏలూరు వెంకటరమణమూర్తిని ఘనంగా సత్కరించారు. అలాగే సోషల్ వర్కర్ అవార్డు, జ్యోతిష్య పండిత్ అవార్డు ప్రదానం చేసారు. ఎంతోమంది బ్రాహ్మణులకు సేవలందిస్తు న్నందుకుగాను ఈ అవార్డులను ప్రదానం చేసారు. ఆన్లైన్ లో జ్యోతిష్యం, జాతకాలు, వాస్తు ముహూర్తాలు తదితర ఆధ్యాత్మిక సేవలందిస్తున్న శర్మకు అవార్డు రావడంపై విశాఖకు చెందిన పలువురు అభినందనలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ, అధికార ప్రముఖులు పాల్గొన్నారు.